హైదరాబాద్ వార్త



# జిగేల్ అవ'తరణం'

## -దశాబ్ది ఉత్సవాలకు సిద్ధమైన భాగ్యనగరం



**హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త**

రాష్ట్ర అవతరణ దిన్సోవాలకు నగరం ముస్తాబైంది. ప్రత్యేక తెంగాణ పదేళ్ల సంబరాలు అంబరమంటేలా భాగ్యనగరం సిద్ధమైంది.ప్రధాన వేడుకలు నిర్వహించే పరేడ్ గ్రౌండ్‌తో పాటు ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆదివారం ఉదయం పరేడ్‌గ్రౌండ్స్‌లో,సాయంత్రం ట్యాంక్ బండ్‌పై సంబరాలకు సన్నాహాలు జరిగాయి. అత్యంత వైభవంగా జరిగే ఈ వేడుకల్లో రాష్ట్ర అధికార గీతాన్ని ప్రభుత్వం ఆవిష్కరించనుంది. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఉదయం 9.30గంటలకు గన్ పార్కులో అమరవీరుల స్థూపం వద్ద సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పిస్తారు. అనంతరం ఉదయం 10 గంటలకు పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తారు. అనంతరం పోలీసు బలగాల పరేడ్, మార్చ్ పాస్ట్, వందన స్వీకార కార్యక్రమాలు ఉంటాయి.అదే వేదికపై "జయ జయహే తెలంగాణ"రాష్ట్ర అధికార గీతాన్ని జాతికి అంకితం చేస్తారు.

సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై ఆవిర్భావ వేడుకలు జరగనున్నాయి. తెలంగాణ హస్తకళలు, ఉత్పత్తులు, ఫుడ్‌స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు సిఎం రేవంత్‌రెడ్డి ట్యాంక్‌బండ్‌కు చేరుకుని అక్కడి స్టాళ్లను సందర్శిస్తారు. సుమారు 700 మంది కళాకారులతో తెలంగాణ కళారూపాల కార్నివాల్ నిర్వహిస్తారు. అనంతరం శాస్త్రీయ, సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఉంటాయి. ఆ తర్వాత సుమారు 5వేల మంది జాతీయ జెండాలతో ట్యాంక్ బండ్‌పై భారీ ఫ్లాగ్‌వాక్ నిర్వహిస్తారు. ఫ్లాగ్ వాక్ జరుగుతుండగా 13 నిమిషాల "జయ జయహే తెలంగాణ' పూర్తి నిడివి గీతాన్ని విడుదల చేస్తారు. రాత్రి 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్‌సాగరం మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణాసంచా కార్యక్రమం నిర్వహిస్తారు. దశాబ్ధ వేడుకల వేళ సచివాలయం, అసెంబ్లీ, బిఆర్‌కే భవన్, పబ్లిక్ గార్డెన్స్, సికింద్రాబాద్ క్లాక్ టవర్, గన్‌పార్కు, చార్మినార్ తదితర ప్రాంతాలను విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.





## మణికొండలో ఒరిగిపోయిన ఓ భవనంలోని మూడో అంతస్థు

### - బిల్డర్ తప్పిదమే కారణమంటున్న స్థానికులు



మణికొండ మున్సిపల్ అల్కాపూర్ టౌన్‌షిప్‌లో పాక్షికంగా కూలిన భవనం మూడో అంతస్థు దృశ్యం

**నార్సింగి, జూన్ 1 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్డు నెంబర్-13లో ఓ భారీ భవనం మూడో అంతస్థు శనివారం ఒక్కసారిగా ఒరిగిపోయింది. పాక్షింగా కొంత కూలిపోయింది. నిర్మాణంలో ఉండగానే ఈ భవనంలో ప్రమాదం సంభవించింది. గతంలో ఇదే భవనం వద్ద ఓ వ్యక్తి మృత్యువాత పడ్డ సంఘటనను స్థానికులు గుర్తు చేసుకున్నారు. బిల్డర్ అజాగ్రత్త, నాశీరకంగా నిర్మించడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భవన నిర్మాణంకు వచ్చే కార్మికుల ప్రాణాలను కాపాడేందుకు బిల్డర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా నిర్లక్ష్యం వహించడం దారుణమని స్థానికులు విమర్శిస్తున్నారు. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని తెలిపారు. 11.కేవీ విద్యుత్ స్థంభాలు, తీగలకు అతి సమీపంలో ఈ భవనం శకలాలు కొన్ని పడ్డాయి. మొత్తం భవనం గోడలు ఈ తీగలపై పడి ఉంటే పెను ప్రమాదమే సంభవించేదని స్థానికులు చర్చించుకున్నారు. ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు బిక్కుబిక్కుమంటున్నారు. ఈ భారీ భవనంలో మాల్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిసింది. నిత్యం మాల్‌కు వందలాది మంది వచ్చీ,వెళ్తుంటారని, ఇలా నాశీరకంగా నిర్మిస్తే భవిష్యత్తులో ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## ప్రైవేటు బస్సు ఢీకొట్టడంతో వృద్ధురాలి మృతి

**సరూర్‌నగర్, జూన్ 1 ప్రభాతవార్త:** మెడికల్ షాపుకు వెళ్తున్న ఓ వృద్ధురాలిని ప్రైవేటు బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం పాలైంది. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులకందిన ఫిర్యాదు ప్రకారం మిథానిలో గార్డెన్ పని చేసే లెనిన్‌నగర్ భాగ్యకళానగర్‌కు చెందిన కళ్లెం బాలమణి (65) శనివారం ఉదయం మందుల కోసం బడంగ్‌పేట్‌కు వెళ్లే మెయిన్ రోడ్డులోనున్న ఆపోలో మెడికల్ షాపుకు నడుచుకుంటూ వెళ్లింది. అయితే అదే సమయంలో వేగంగా వచ్చిన ఓ ప్రైవేటు బస్సు (నెంబర్ టిఎస్ 07 యుజి 4448) బాలమణిని ఢీకొట్టింది. దీంతో తలపై నుండి టైరు వెళ్ళడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మీర్‌పేట్ పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చైన్ స్నాచర్‌ని పట్టుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు..




వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

**కొంపల్లి, జూన్ 1, ప్రభాతవార్త**

ఒక చైన్ స్నాచింగ్ నేరస్థుడిని 2 గంటల వ్యవధిలోనే పట్టుకుని, అతని వద్ద నుండి 3 తులాల బంగారు పుస్తెలతాడును, రూ. 100ల నగదును స్వాధీనం చేసుకున్న సంఘటన శనివారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విలాసవంతమైన జీవితానికి అలవాటుపడ్డ షేక్ బాబా అలియాస్ ఆసిఫ్ (33) ఒంటరిగా జీవిస్తున్న వృద్ధాప్య మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌కు పాల్పడేవాడు. కాగా మే నెల 31న శామకూర అనసూయ (68) మధ్యాహ్నం 3:30 గంటలకు వేడిగా ఉన్నందున ఇంటి తలుపులు తెరిచి నిద్రపోతున్న సమయంలో నిందితుడు ఆమె ఇంట్లోకి ప్రవేశించి ఆమె మెడలోని 3 తులాల బంగారు పుస్తెలతాడును తీస్తుండగా, ఆమె నిద్ర నుంచి లేచి పట్టుకోగా బలవంతంగా చైన్ లాక్కొని పారిపోయాడు. ఈ మేరకు అనసూయ పోలీసులను ఆశ్రయించగా రెండు గంటల వ్యవధిలో నిందితున్ని అరెస్టు చేసి సైబరాబాద్ కూకట్‌పల్లిలోని న్యాయస్థానంలో హాజరుపరిచారు. బాలానగర్ జోన్ డీసీపీ టి.శ్రీనివాసరావు, ఐపీఎస్, బాలానగర్ డివిజన్ ఏసీపీ జి.హనుమంతరావు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లోని ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.క్రాంతి కుమార్, డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ ఎం.అంజయ్య ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. పోలీసులు క్రైమ్ సిబ్బంది సహకారంతో విచారణ చేపట్టారు.

## రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక వేడుకలు

**రవీంద్రభారతి, జూన్ 1 : ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని హైదరాబాద్‌లో కన్నులపండువగా జరుపనున్న ఉత్సవాల్లో భాగంగా నగరంలో ట్యాంక్‌బండ్‌పై రాత్రి 6.30 నుండి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలోని నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి విచ్చేసి అక్కడ ఏర్పాటుచేసిన వివిధ స్టాళ్లను సందర్శించి తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దంపట్టే సాంస్కృతిక కార్నివాల్‌ను లాంఛనంగా ప్రారంభిస్తారు. సుమారు 700మంది కళాకారులు గుస్సాడి; కొమ్ముకోయ; ధిమ్సా; చెంచు; మహిళాల డప్పు; ఘట విన్యాసం; ఒగ్గుడోలు; బోనాల కోలాటం; శివసతులు; బతుకమ్మలు; బోనాలు; బంజారా (లంబాడి); మాథురి; బైండ్ల జమిడికలు; కాటికాపర్లు; చిందు యక్షగానం, పురుషుల డప్పు విన్యాసాల ప్రదర్శనలు కావిస్తారు. అనంతరం 5వేల మంది ఔత్సాహికులతో జాతీయ జెండాలతో భారీ ఫ్లాగ్‌వాక్ నిర్వహిస్తారు. తదుపరి 13 నిముషాల 30 సెకండ్ల నిడివిగల జయజయహే తెలంగాణ పూర్తి వర్షన్ గీతాన్ని విడుదల చేస్తారు. చివరిగా వేదికపై తెలంగాణ కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణికి సన్మానాతరం 10 నిముషాలపాటు హుస్సేన్‌సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేళా బాణాసంచా రంగురంగుల ఆకారాలతో వెలుగు జిలుగులు కనువిందు చేయనున్నాయి.

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



శ్రీ హనుమాన్ జయంతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 1 ప్రభాతవార్త :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి, బుద్వేల్‌తో పాటు పలు ప్రాంతాలలో శనివారం శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి.శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు జరిపారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి బుద్వేల్‌లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేలయంలోశ్రీ వీరాంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని తెలిపారు.కాగా పాతబస్తీలోని ఘాన్సీ బజార్,పురానాపూల్,లాల్‌దర్వాజ, దూద్ బౌలి,ఛత్రినాక,ఉప్పుగూడ,గౌలిపుర ప్రాంతాలలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలో శనివారం శ్రీ ఆంజనేయ స్వామికి అత్యంత భక్తి శ్రద్దలతో భక్తులు పూజలు నిర్వహించారు.



హకీంపేట్‌లోని కేంద్ర పారిశ్రామిక భద్రత అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 36వ బ్యాచ్ అసిస్టెంట్ కమాండెంట్లు

# ఎల్లుండి కౌంటింగ్..

- -16కేంద్రాలు -240 టేబుళ్లు ..
- -ఒక్కో రౌండ్‌కు 30 నిమిషాల సమయం
- -కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత
- -ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 5వివిప్యాట్ స్లిప్‌లు లెక్కింపు
- -17రౌండ్లలో పూర్తికానున్న "కంటోన్మెంట్ ఉప ఎన్నిక "కౌంటింగ్



**హైదరాబాద్, జూన్ 1,ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికలు ముగిసి దాదాపు 26రోజులు గడుతసుంది. ఇప్పుడు అందరిదృష్టి జూన్ 4న జరిగే కౌంటింగ్ మీదే ఉంది. 17లోక్‌సభ స్థానాలు ఒకెత్తైతే జంటనగరాల్లోని హైదరాబాద్ ,సికింద్రాబాద్ స్థానాలు ఏపార్టీ కైవసం చేసుకుంటుందనే దానిపై చర్చ నడుస్తుంది. ఈనేపథ్యంలో జంటనగరాల్లో ఓట్ల లెక్కింపుకు రంగం సిద్ధమవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా అందిరి దృషి ఆకర్షించిన హైదరాబాద్‌లో లోక్‌సభ ఓట్ల లెక్కింపు సమయంలో గొడవలు చోటు చేసుకునే అవకాశం ఉందన్న నేపథ్యంలో ఇందుకు తగిన ఏర్పాట్లను పకడ్బందీగా చేస్తున్నామని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని 13ప్రాంతాల్లో 16హాల్స్‌లో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశామని కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా ఏర్పాటు చేశామనిత ఎలిపారు. కౌంటింగ్‌కేంద్రంలోని సెల్‌ఫోన్లు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈమేరకు శనివారం నిజాం కాలేజీలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లును అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో మూడుచోట్ల పోస్టల్ బ్యాలెట్లను లెఖ్కిస్తామని చెప్పారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో 15టేబుళ్ల ఏర్పాటు చేశామని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో 20టేబుళ్లు, యాకుత్‌పురాలో 24 రౌండ్లలో, చార్మినార్ నియోజక వర్గంలో 15రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఇక కంటోన్మెంట్ ఉప ఎన్నికల ఓట్లను 17రౌండ్లలో లెక్కిస్తామని చెప్పారు. ప్రతిరౌండ్ 30నిమిషాల సమయం పడుతుందన్నారు. ప్రతిఅసెంబ్లీ సెగ్మెంట్‌లో ఐదు వివిప్యాట్ల స్లిప్పు లను లెక్కిస్తామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక అబ్జర్వర్ ఉంటా రని చెప్పారు.



**కౌంటింగ్ సెంటర్ల వివరాలు..**

సికింద్రబాద్ పార్లమెంట్ స్థానంలోని ముషీరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు దోమల్‌గూడలోని ఏవీ కాలేజీలో జరగనుంది. అలాగే అంబర్‌పేట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు నారాయణగూడలోని రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి కాలేజ్ ఫర్ ఉమెన్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ రెండు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు - యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరగనున్నాయి. అలాగే సనత్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు ఓయూ కామర్స్ కాలేజీ, నాంపల్లి - మాసబ్‌ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్‌ఆర్ట్ కాలేజీలో జరగనుంది. సికింద్రాబాద్ -ప్రొఫెసర్ జి.రామిరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యూకేషన్ (ఓయూ)లో జరగనుంది. అలాగే హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి సంబంధించి కార్వాన్ -మాసబ్ ట్యాంక్‌లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ, గోషామహల్ కోటి ఉమెన్స్ కాలేజీ, చార్మినార్ -కమలానెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీ ఫర్ ఉమెన్ (ఎగ్జిబిషన్ గ్రౌండ్),చంద్రాయణగుట్ట నిజాం కాలేజీ లైబ్రరీ హాల్ (బషీర్‌బాగ్), యాకత్‌పురా -ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని సరోజని నాయుడు వనితా మహవిద్యాలయం, బహదూర్‌పురా -అరోరా లీగల్ సైన్స్ అకాడమీ (బండ్లగూడ), మలక్‌పేట్ -అంబర్‌పేట్ జిహెచ్ఎంసి ఇండోర్‌స్టేడియంలో జరగనున్నాయి.

**కంటోన్మెంట్ అసెంబ్లీ ఇక్కడ..పార్లమెంట్ అక్కడ...**

హైదరాబాద్ జిల్లా పరిధిలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో మొత్తం 15అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఏడు హైదరాబాద్‌లో మరోఏడు సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్నాయి. మిగిలింది కంటోన్మెంట్ నియోజకవర్గం. ఇది మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో ఉంది. ఈకంటోన్మెంట్‌కు ఇప్పుడు ఉప ఎన్నిక జరిగింది. అయితే శాసనసభకు సంబంధించిన ఓట్లను సికింద్రబాద్‌లోని సిఎస్ఐఐటి వెస్లీ కాలేజీలో లెక్కించనున్నారు. కంటోన్మెంట్ బోర్డు సిఈవో పర్యవేక్షించలో ఈలెక్కింపు ప్రక్రియ జరుగుతుంది. అలాగే ఎంపి విషయంలో మాత్రం ఈనియోజకవర్గం మల్కాజ్‌గిరిపార్లమెంట్ స్థానంలో ఉండటంతో లోక్‌సభకు సంబంధించిన ఈవిఎంలను మేడ్చల్ జిల్లా పరిధిలోని లెక్కింపు కేంద్రంలో లెక్కించనున్నారు.

# చినుకు పడితే నరకమే

**-పూర్తికాని నాలాల పూడికతీత పనులు**

**-నిలిచిన ఎస్ఎన్‌డిపి పనులు**



**హైదరాబాద్, మే 30 ప్రభాతవార్తః**

వర్షాకాలం వస్తుందంటేనే లోతట్టు ప్రాంత ప్రజల వెన్నులో వణుకుపుడుతుంది. ఏ అర్ధరాత్రో వర్షం కురవడం, ఇళ్లల్లోకి వరదనీరు చేరడం, నిత్యతసర వస్తువులు పాడవడం, నిద్రలేని రాత్రులు గడపడం లాంటివి గుర్తుకు వచ్చి వణికిపోతున్నారు. ముఖ్యంగా నాలా పరివాహక ప్రాంతాలలో నివాసం ఉండేవారి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. చిన్నపాటి వర్షానికే నాలాలు నిండిపోయి వరదనీరు పరివాహక ప్రాంతాల్లో ఉన్న నివాసాల్లోకి చేరుతుంటాయి. దీంతో వారి అవస్థలు అన్ని ఇన్నికావు. ఇలాంటి పరిస్థితిని తప్పించడం కోసమే జీహెచ్ఎంసీ అధికారులు క్రమం తప్పకుండా నాలల్లో పూడికను తొలగిస్తుంటారు. కాని తాజా పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. ఎక్కడికక్కడ నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థ్యాలు వరద ముంపు అవకాశాలను పెంచుతున్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు పూడిక తీత పనులను పూర్తి చేయాల్సి ఉండగా పనులకు నాలుగైదు నెలలుగా పడకేశారు. అధికారుల నిర్లక్ష్యానికి కాంట్రాక్టర్‌ల సమ్మె మరింత తోడైంది. దీంతో పరిస్థితి మరింత దిగజార్చింది. జూన్ మొదటి వారంలోనే వర్షాలు పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతుండగా జీహెచ్ఎంసీ అధికారుల్లో చలనం కరువైంది. లోతట్టు, నాలా పరివాహక ప్రాంతాల గుండేల్లో మాత్రం వణుకుపుడుతోంది. అత్యంత సాధారణ వర్షం పడితేనే నాలల్లో వరదనీరు ముందుకు సాగే పరిస్థితి లేదు. అలాంటిది భారి వర్షం పరిస్థితి ఎంత తీవ్రగా ఉంటుందో ఊహించుకోవచ్చు. కాంట్రాక్టర్‌లు చేపట్టిన పనులకు జీహెచ్ఎంసీ బిల్లులు చెల్లించనడం లేదని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లిస్తేనే పనులు చేపడతామని కాంట్రాక్టర్‌లు మొండికెస్తున్నారు. నగరంలోని పలు సర్కిల్‌ల పరిధిలో వివిధ రకాల అభివృద్ధి పనులు జరిపినప్పటికి పలుచోట్ల చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోతే అభివృద్ధి పనులు ఎలా జరుగుతాయని కాంట్రాక్టర్‌లు అధికారులను నిలదీస్తున్నారు.

**చినుకు పడితే నరకమే... పూర్తికాని తాత్కాలిక పనులు....**

నగరంలో ఎక్కడ చినుకుపడ్డా జనజీవనం అస్తవ్యస్తంగా మారే పరిస్థితులు నెలకొన్నాయి. తెలికపాటి వర్షం పడితేనే ఎక్కడి ట్రాఫిక్ అక్కడే జామ్ అవుతుంది. అంగుళం కదలలేక వాహనదారులు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. ఎక్కడి వరదనీరు అక్కడే గంటల తరబడి నిలిచిపోవడం, కిలోమీటర్‌ల దూరం వరకు వాహనాలు ఎక్కడిక్కడ నలిచిపోవడంతో నగరవాసులు నివాసాలకు చేరకోవాలంటే అవస్థలు పడే పరిస్థితి నెలకొంటుంది. ఇలాంటి పరిస్థితిలు ఎదురవకుండా అధికారలు తగిన చర్యలుక తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే నాలాలో పూడికను తొలగించడం, విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తాగిక విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా కొమ్మలను నరకడం. అటు తరువాత వాటిని రోడ్లపై లేకుండా తొలగించాలి. ముఖ్యంగా నాలల్లో పూడికను తొలగించడం వల్ల పరివాహక ప్రాంతాల్లో వరదనీరు నివాసాలలోకి చేరకుండా ఉంటుంది. కాని అధికారులు వీటిపై దృష్టిసారించలేదు. కొన్ని ప్రాంతాలలో చెట్ల కొమ్మలను తొలగించినప్పటికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీలో ఎస్ఆర్‌డీపీ, ఎస్ఐజీ కింద చేపట్టాల్సిన పనులను ప్రభుత్వం నిలిపివేసింది. స్పెషల్ ఇన్‌ఫ్రా గ్రాంట్ కింద రూపొందించిన 754 పనులు పూర్తిగా రద్దయ్యాయి. చాలాచోట్ల ఎస్ఎన్‌డీపీ పనులు పూర్తి కాకపోవడంతో సికింద్రాబాద్, హబ్సీగూడ, ఉప్పల్, వనస్థలిపురం, రామంతాపూర్, హయత్‌నగర్, సరూర్‌నగర్, నాగోల్, చార్మినార్, ఎల్బీనగర్, చాంద్రాయణగుట్టలతో పాటు శివారు ప్రాంతాలు పెద్దఅంబర్‌పేట, బడంగ్‌పేట, మీర్‌పేట, జల్‌పల్లి తదిత ప్రాంతాలలో రానున్న వర్షాకాంలో సమస్యలు తప్పవని అధికారులే చెప్పుకుంటున్నారు.

# కరెంట్‌తీగల్లో లోపాలు గుర్తించేందుకు "థర్మల్ విజన్ కెమెరా"

## -ప్రతి సెక్షన్‌లో ఏర్పాటుకు విద్యుత్‌శాఖ కసరత్తు

**హైదరాబాద్, జూన్ 1,ప్రభాతవార్త:**

కరెంట్ తీగలల్లో కంటికి కనిపించని లోపాలు అనేకం ఉంటాయి. ఈలోపాలను నిరంతరం విద్యుత్ సిబ్బంది పరిశీలిస్తున్నా ..కొన్నింటిని మాత్రం గుర్తించలేకపోతారు. వీటివల్ల తీగలు వేడెక్కడం, కాలిపోయి మంటలు రావడం, గృహోపకరణాలు కాలిపోవడం, నిత్యం విద్యుత్ అంతరాయాలు ఏర్పడటం వంటివి జరగుతున్నాయి. వీటన్నింటిని అదిగమించేందుకు ఆలోపాలను పరిశీలించేందుకు విద్యుత్ పంపిణీ సంస్థ థర్మల్ విజన్ కెమెరాలను వినియోగించనుంది. దీంతో ఆకెమెరాల ద్వారా స్కాన్ చేసి సమస్య ఎక్కడ ఉంది..ఎంత తీవ్రత ఉందో తెలుసుకుంటారు. తద్వారా డిస్కం అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంది. అయితే వీటిని ప్రతిసెక్షన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తుంది.

**సిబ్బందికి పెనుసవాల్‌గా లైన్లు గుర్తింపు..**

హైదారాబాద్ నగరంలో 57వేల సర్క్యూట్ కిలోమీటర్ల ఎల్‌టిలైన్లు, 22వేల సర్క్యూట్ కిలోమీటర్ల 11కేవీ లైన్లు , 5వేల కిలోమీటర్ల 33కేవీ తీగలు ఉన్నాయి. వీటిని విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నా,చాలా చోట్ల మాత్రం లోపాలను గుర్తించలేకపోతున్నారు. దీంతో తీగలు కాలిపోయి మంటలు రావడం, తీగలు వేడెక్కడం, మరమ్మత్తులకు ఎక్కువ సమయం పట్టడం ,ఇంట్లో



ఉండే వస్తువులు కాలిపోవడం జరుగుతున్నాయి. ఈసమస్యను నివారించేందుకు తీగలు కాలే దశకు ముందే నివారించే విధంగా డిస్కం ఆలోచన చేస్తుంది.

**థర్మల్ విజన్ కెమెరాల సాంకేతికత ఏంటీ..?**

విద్యుత్ తీగల నుంచి వెలుబడే ఉష్ణోగ్రతను థర్మల్ కెమెరాలు సంగ్రహించి థర్మల్ ఇమేజింగ్ చిత్రాలు అందిస్తాయి. దీని ఆధారంగానే ఉష్ణోగ్రతీ తీవ్రతను అధికారులు తెలుసుకుంటారు. దీంతో అక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటారు. ముఖ్యంగా నిర్మాణరంగంలో ఎక్కువగా థర్మల్ ఇమేజింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తారు. అలాగే ఈటెక్నాలజీని ప్రస్తుతం చీకట్లో వన్యప్రాణులను ట్రాన్ చేయడానికి, భవనాల్లో కనిపించని కరెంట్ తీగలు, పైపులను వెతకడానికి ఉపయోగిస్తున్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి



హనుమాన్ జయంతి సందర్భంగా జిటియస్ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి దేవాలయంలో హోమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ చిన్న రమేష్

**యూసుఫ్‌గూడ, జూన్ 01, ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి మహోత్సవం సందర్భంగా వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జిటియస్ శ్రీరామంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన హోమంలో ఆలయ చైర్మన్ చిన్నరమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.

**వివేకానందనగర్‌లో**

అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీవివేకానందనగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సుప్రభాత సేవ, విశేష పంచామృతాభిషేకం, సహస్రనామ అర్చన(ఆకు పూజ), తీర్థ ప్రసాద గోష్టి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి భజన బృందంచే భజన కార్యక్రమం, మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పురవీధుల్లో ఊరేగింపు రాత్రి మంగళహారతి సేవాకాలం, నిర్వహించారు.

**వెంళరావునగర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో**

హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం ఎస్ఆర్‌నగర్ ప్రధాన రహదారిలోని బస్టాండు వద్ద వెంగళరావునగర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్జున్, శరత్, రఘు, సురేష్, శ్యామ్, అనీల్, సత్యనారాయణ, వీరస్వామి, నాగేశ్వర్‌రావు, జబ్బర్, సుప్రియ గౌడ్, ఉదయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి : తేలుకుంట

**కంటోనె మ్మెంట్, జూన్ 1 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 5వ వార్డులోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త తెలిపారు. శనివారం 5వ వార్డులోని సంజీవయ్య నగర్, వాల్మీకి నగర్, మహాత్మగాంధీ, బాపూజీ నగర్, కాకగూడ, వాసవి కాలనీ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 5వ వార్డులో రోడ్లు, డ్రైనేజీ, మంచి నీరు వంటి మస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నామినేటెడ్ మెంబర్ రామక్రిష్ణ ప్రజా ససమస్యలను పట్టించుకోవడం లేదని అరోపించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కంటోన్మెంట్ 5వ వార్డు ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నామన్నారు.

# అమరువీరుల త్యాగలు మారవలేనివి

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**-క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న నియోజకవర్గ నాయకులు**



**అత్తాపూర్ మే1, ప్రభాతవార్త :** తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డని రాష్ట్ర సాధనలో అమరువీరుల త్యాగల మారవలేనివని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్దకు బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కెటిఆర్‌తో కలిసి గన్‌పార్కు వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ సాధనలో మరణించిన అమరువీరులను మనం గుర్తు చేసుకోవడం మన బాధ్యతని వారి ప్రాణ త్యాగం వల్లేనే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కోసం మాజీ సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించబోతున్నామని ప్రతి ఒక్కరూ ఉత్సవాల్లో భాగస్వాములు అయ్యి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నాయకులు పాల్గొన్నారు.

# సంగీత నత్యసమ్మేళనంతో మానసిక మనోల్లాసం

**-తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి**



సంగీత నృత్యసమ్మేళనంలోని కళాకారులు, గురువులతో అతిథులు రామ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, విజయకుమార్, రమ్య

**నాంపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :** నేటి యాంత్రిక జీవితంలో విద్యార్థులకు మానసిక వికాసానికి, మనోల్లాసానికి, చైతన్యానికి భారతీయ శాస్త్రీయ సంగీత నృత్యకళలు ఎంతగానో తోడ్పడుతాయని తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, నృత్యకళలు శారీరక దృఢత్వానికి, పట్టుదల, దీక్ష, సాహసాలకు నెలవుగా నిలబడతాయని రైతుసేవ సహకార సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ కొత్తపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. శ్రీ రాగరమ్య కల్చరల్ సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ 200మంది చిన్నారులను ఆకర్షించి ప్రోత్సహించే విధంగా మల్లియలారా మాలికలారా శీర్షికతో సంగీత నృత్య సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి కళాప్రదర్శనలిప్పించడం హర్షదాయకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవహక్కుల కమిషన్ విజయకుమార్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు రమ్యను ఎంతగానో ప్రశంసించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో శనివారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు కనువిందుగా సాగిన మల్లియలారా మాలికలారా సంగీత నృత్య సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, విశిష్ట అతిథులు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, విజయకుమార్, రమ్య తదితరులతో కలిసి నేడు అన్నమయ్య, రామదాసు, త్యాగరాజ కీర్తనలు, భారతీయ శాస్త్రీయ సంప్రదాయ జానపద నృత్యాలను పలు అంశాలతో ప్రదర్శించిన 200మంది చిన్నారి కళాకారులను, వారి గురువులను జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.



అమరజ్యోతి ర్యాలీలో పాల్గొన్న కెటిఆర్ , బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ,కార్యకర్తల దృశ్యం

# ఆకట్టుకునేలా.. ఆసక్తిని పెంచుకునేలా..

**నచ్చిన శిక్షణలో రాణిస్తున్న చిన్నారులు**
**వేసవి సెలవులు సద్వినియోగం**
**చెస్, డ్యాన్స్, కరాటేల్లో రాణిస్తున్న విద్యార్థులు**



డ్యాన్స్ శిక్షణ పొందుతున్న చిన్నారులు

**షాద్‌నగర్, మే 31, (ప్రభాతవార్త) :** ఏ పని చేసిన ఇష్టపూర్వకంగా చేయాలి... శ్రద్ధపడితే కష్టమంటూ ఏదీ ఉండదు... సమాజంలో మనకంటూ ఓ ప్రత్యేక స్థానం ఉండాలంటే మనలో ఏదో ఒక ప్రత్యేకత ఉండాలి... అప్పుడే సమాజంలో మనకంటూ ఓ గుర్తింపు ఉంటుందనే భావనతోనే నేటి చిన్నారులు చదువుతో పాటు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని చిన్నవయస్సులోనే తమ ప్రతిభను చాటుకోవడానికి సిద్ధమవుతున్నారు. అందివచ్చిన వేసవి సెలవులను సద్వినియోగం చేసు కుంటూ చెస్, డ్యాన్స్, కరాటే తదితర క్రీడాల్లో రాణించడానికి మెరుగైన శిక్షణలను పొందుతున్నారు. ఆ వివరాలు ఓ సారి పరిశీలిస్తే...

**ఆసక్తిని పెంచుకునేలా...**

చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలంటే ఎవరికైనా మేధస్సును పెంచుకోవడం ఎంతో అవసరం. అలాంటి మేధస్సును పెంచేదే ఈ చదరంగం. షాద్‌నగర్‌లో చదరంగ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో ఈ ఏడాది చాలా మంది విద్యార్థులు చదరంగాన్ని ఎంచుకొని ఆ క్రీడల్లో రాటుదేలుతున్నారు. షాద్‌నగర్ అకాడమీ ద్వార చాలా మంది చిన్నారులు తమ మేధాస్సుకు పదును పెడుతూ ఇటూ చదరంగంలో అటూ చదువులో ఉన్నతంగా రాణిస్తున్నారు. తల్లిదండ్రులు సహితం చిన్నారుల ఉత్సహానికి అనుగుణంగా సహకరిస్తున్నారు. దీంతో చిన్నారులు తమ ఆసక్తిని పెంచుకునేలా పలు టోర్నమెంట్‌లలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవడం విశేషం.

**మరికొందరు కరాటేలో...**

చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ఆత్మ రక్షణ కోసం తమను తాము రక్షించుకునే విధంగా ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో చిన్నారులను కరాటే శిక్షణకు పంపించడం విశేషం. ముఖ్యంగా అమ్మాయిల కు ఈ కరాటేతో ఎంతో మేలు చేకూరుతుందని, ఆపద సమయంలో చాలా ఉపయోగపడుతుందని వారి తల్లిదండ్రులు భావిస్తూ శిక్షణకు పంపిస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే వేసవి సెలవులను చిన్నారులు చాలా చక్కగా ఉపయోగించుకొని కరాటే శిక్షణ పొంది రాటుదేలుతున్నారు. ఇప్పటికే ఇక్కడి ప్రాంత చిన్నారులు చాలా టోర్నమెంట్లలో తమ ఉత్తమ ప్రదర్శనతో ఆకట్టకుంటున్నారు.

**ఆకట్టుకునేలా....**

ఈ కాలం చిన్నారులకు డ్యాన్స్ అంటే విపరీతమైన ఇష్టం... తమ డ్యాన్స్‌తో ఇతరులను ఎంతగానో ఆకట్టుకునేలా నృత్య ప్రదర్శనల్లో రాణిస్తున్నారు. వారిని చూసి ఈ ఏడాది మరికొంత మంది చిన్నారులు వేసవి సెలవులను ఉపయోగించుకుంటూ పట్టణంలోని డ్యాన్స్ ఆకాడమిలో నృత్య శిక్షణలను పొందుతున్నారు. తాము నేర్చుకున్న డ్యాన్స్‌లో విశేషంగా రాణిస్తున్న చాలా మంది చిన్నారులు పలు టీవీ కార్యక్రమాల్లో, వివిధ వేదికలపై ప్రదర్శనలు సహితం ఇస్తూ అందరినీ ఆకట్టుకుం టున్నారు. ఆయా రంగాల్లో రాణిస్తున్న చిన్నారులకు అటూ మాస్టర్లు, ఇటు తల్లిదండ్రులు తమ ప్రోత్సాహాన్ని ఇస్తూ ముందుకు సాగుతున్నారు.

**చదరంగం ఇష్టం...**

నాకు చిన్నప్పటి నుంచి చదరంగం అంటే చాలా ఇష్టం. అమ్మనాన్నల ప్రోత్సహంతో, మాస్టర్ జగన్ సహకారంతో చదరంగంలో రాణిస్తున్నాను. ఈ క్రీడాల్లో మరింత శిక్షణ పొందడానికి ఈ వేసవి సెలవులు ఎంతగానో ఉపయోగపడ్డాయని, మరింత మెరుగైన ప్రదర్శన చేయగలనన్న నమ్మకం కలిగింది. రాబోయే రోజుల్లో చదరంగం పోటీల్లో పాల్గొని మంచి ఫలితాలు సాధిస్తా.

**సాత్విక్, చదరంగం క్రీడాకారుడు, షాద్‌నగర్.**

**డ్యాన్స్‌లో మరింత రాణిస్తా...**

డ్యాన్స్‌లో రాణిస్తూ ఇప్పటికే టీవీ కార్యక్రమాల్లోని డ్యాన్స్ ప్రోగ్రామ్స్‌లో సెమీఫైనల్స్ వరకు చేరుకున్నాను. మాస్టర్ అన్వర్ సహయంతో ఈ వేసవిలో డ్యాన్స్‌లో మరిని మెలకువలు నేర్చుకుంటున్నాను. రాబోయే రోజుల్లో డ్యాన్స్‌లో రాణించి షాద్‌నగర్ ప్రాంతానికి మంచిపేరు తీసుకురావడమే నా లక్ష్యం.

**- సుహానా, డ్యాన్సర్, షాద్‌నగర్ పట్టణం**



చదరంగంలో మెలకువలు నేర్చుకుంటున్న విద్యార్థులు



దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



ఆమనగల్లులో హోమం నిర్వహిస్తున్న భక్తులు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గంప వెంకటేష్‌గుప్తా



ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు అందజేస్తున్న జడ్పీటిసి దశరథ్ నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

**కొత్తూర్, జూన్ 1, ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా కొత్తూర్ పురపాలికలో శివమారుతి దేవాలయంలో భజరంగ్‌దళ్ సంయోజక్ ఎర్రవల్లి శివకుమార్‌చారి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవేందర్ యాదవ్, సుదర్శన్‌గౌడ్, నాగరాజుచారి, ఎర్రవల్లి అనిల్ చారి ఆంజనేయస్వామికి బంగారు కన్ను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామిని ధ్యానిస్తే లక్ష్మి స్థిరంగా ఉంటుందని, శ్రీరామ భజనలు చేసే చోట ఆనంద భాష్పాలతో వెదజల్లుతుందని, శ్రీరామ భజనలు జరిగే చోట ఆంజనేయ స్వామి కొలువై ఉంటాడని తెలిపారు. ఈకార్యక్రమంలో బాతుక దేవేందర్‌యాదవ్, జండగూడెం సుదర్శన్‌గౌడ్, ఎర్రవల్లి నాగరాజుచారి, ఎంపీటీసీ ఇందూరి సత్తమ్మ కుమారుడు ఇందూరి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువనాయకులు ఎర్రవల్లి నవీన్‌చారి, మాజీ వార్డు సభ్యులు గోవంద్‌నాయక్, వీరమోని వెంకటేశ్‌ముదిరాజ్, బండి కృష్ణ, బండి శ్రావణ్, మాసుల శంకర్‌ముదిరాజ్, ఇందూరి శ్రీకాంత్, ఎర్రవల్లి దీపుచారి, రాజు, నరేష్‌చారి, పిట్టల శేఖర్‌గౌడ్, మురళిగౌడ్, రాఘవేందర్, భగవన్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, ఉదయ్‌శంకర్, రాంజీ, ధీరజ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లులో..**

**ఆమనగల్లు, జూన్ 1, ప్రభాతవార్త:** ఆమనగల్లు- జంగారెడ్డిపల్లి గ్రామాల సరిహద్దులో గల అంతిరింతిరికొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో జైశ్రీరామ్-హనుమాన్ నామస్మరణ మారుమ్రోగింది. శనివారం హనుమాన్ జయంతి పురష్కరించుకుని ఆలయంలో పలు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకాలు, హోమం, ప్రత్యేక పూజలు గావించారు. వివిధ రకాల పుష్పాలు, అరటి, కొబ్బరి కొమ్మలతో ఆలయాన్ని అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దారు. జయంతి ఉత్సవాల్లో ఆమనగల్లు, జంగారెడ్డిపల్లి గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ప్రధాన పూజారి నాగ ఫణిశర్మ నేతృత్వంలో పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. జైశ్రీరామ్, హనుమాన్ నామస్మరణ మారుమ్రోగింది. ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రముఖ న్యాయవాది దుడ్డు ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యుడు పబ్బు పరమేశ్, కర్నాటి స్వప్న సురేష్, ఉప్పల రాములు, దుడ్డు శ్రీశైలం, ఉప్పల రామచంద్రయ్య, దుడ్డు శ్రీశైలం, బండ మల్లేశ్, రేవలి కృష్ణ, దుడ్డు విజయ్‌కుమార్, దుడ్డు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్‌లో..**

**కడ్తాల్, జూన్ 01 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శ్రీ చెన్నకేశవ వీరాంజనేయస్వామి ఆలయంలో ఉమ్మడి ఆమనగల్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కడ్తాల్ భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి పూజా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ భజన మండలి అధ్యక్షుడు జాజిరెడ్డి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు వెంకటయ్యగౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి. వెంకటేష్, వంశీ, అశోక్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, హనుమాన్ యూత్ అధ్యక్షులు మహెందర్‌రెడ్డి, మల్లేష్, తరుణ్, యాదగిరి, శేఖర్, శ్రీనివాస్, సన్నీ, సాయి భజన మండలి సభ్యులు శ్రీరాములు, ఆంజనేయులు, నారాయణ, శ్రీను, రామకృష్ణ, కృష్ణయ్య పాల్గొన్నారు.

**హనుమాన్ ఆలయ నిర్మాణానికి జడ్పీటిసి విరాళం**

**కడ్తాల్, జూన్ 01 ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా కడ్తాల్ మండల పరిధిలోని గానుగుమర్ల గ్రామ పంచాయతీలో హనుమాన్ దేవాలయ నిర్మాణానికి వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్ రూ. 50 వేల విరాళాన్ని గ్రామీణాభివృద్ధి స్టాడింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆలయ నిర్మాణానికి రూ. 50వేల విరాళం అందించిన వైస్ ఎంపిపి ఆనంద్‌ను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్యనాయక్, మాజీ సర్పంచ్‌లు హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ శారద పాండు, మాజీవార్డు సభ్యులు శ్రీను నాయక్, లక్ష్మణ్‌నాయక్, నాయకులు పాండునాయక్, సక్రు, అంజి, మహేష్, కోటియా, జగన్, గణేష్, హరి నాయకులు పాల్గొన్నారు.

**చేవెళ్లలో..**

**చేవెళ్ల, జూన్ 1 ప్రభాతవార్త :** చేవెళ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం భక్తులు అంజనేయస్వామి దేవాలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హనుమాన్ దేవాలయాల్లో భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. చేవెళ్ల మండల కేంద్రంలోని హనుమాన్ మందిరాల్లో భక్తులు ప్రత్యేకంగా ఆంజనేయస్వామికి అభిషేకాలు, అర్చనలు చేయించారు. దీంతో దేవాలయం రామజపంతో భక్తులు పరవశించిపోయారు. జై శ్రీరామ్ అంటు భక్తులు ఆంజనేయస్వామికి పూలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు.

**నందివనపర్తిలో ..**

**యాచారం జూన్ 1, ప్రభాతవార్త :** క్రమవిక్షణ కార్యనిర్వాహన స్వామి భక్తికి ఆంజనేయస్వామి ప్రతిక అని ఆలయ అర్చకులు రాఘవేంద్ర శర్మ మూడేడ్ల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీ ఆంజనేయ స్వామి జయంతి పురస్కరించుకొని 200మందితో యువకులు భారీ ఎత్తున ఆంజనేయస్వామి జెండాలతో ద్విచక్ర వాహనంపై ర్యాలీ నిర్వహిం చారు. కొమ్మొనిబావి ఆంజనేయ స్వామి ,బొల్లిగుట్ల తండా ఆంజనేయ స్వామి ,కరిద్దోన్ బావి ఆంజనేయ స్వామి పిల్లిపేల్లి ఆంజనేయ స్వామి, అయ్యగారి గూడలోని ఆంజనేయ స్వామి, నజ్జిద్ సింగారం ఆంజనేయ స్వామి ఆలయాలలో ర్యాలీగా తిరుగుతూ అక్కడక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కలు చెల్లించి అనంత రం నందివనపర్తి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హోమం నిర్వహించి సాయంత్రం అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండూరి రామనాథం, సంగెం గణేష్, పోలి పల్లి యాదయ్య, నర్ర శ్రీశైలం, కొండపురం శ్రీకాంత్, కొండాపురం లక్ష్మణ్, నిఖిల్ కుమార్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి, సంతోష్ కుమార్, కొండూరి అంజయ్య, మాతృ మండలి సభ్యులు రుద్రమ, దీపికారాణి, తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల నిరసన




వామపక్షాల నిరసన తెలిపిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:** అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయిల్ గత కొన్ని నెలలుగా పాలస్తీనాలోని గాజా, రఫా ప్రాంతాలపై సాగిస్తున్న దాడులు, మారణహోమాన్ని తక్షణమే ఆపాలనీ వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. పాలస్తీనా భూభాగంపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించాయి. పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణ హత్యాకాండను వ్యతిరేకిస్తూ శనివారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. 'స్వతంత్ర పాలస్తీనా కోసం చర్యలు చేపట్టాలి, ఇజ్రాయిల్‌కు ఆయుధాల ఎగుమతిని ఆపాలని, రఫా నగరంపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలి అంటూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ప్రపంచశాంతి వర్ధిల్లాలి, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి, సేవ్ పాలస్తీనా, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి, ఇజ్రాయిల్ దాడులను తక్షణమే ఆపాలి అంటూ నినాదాలు చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు డి.జి.నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు ఎన్.బాలమల్లేష్, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నేత హన్మేష్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు కె.గోవర్ధన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్, సభ్యులు బండారు రవికుమార్, ఎం.శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పశ్యపద్మ, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు సూర్యం, ఎస్ఎల్.పద్మ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో విజయం సిద్దిస్తుంది

**కోట్‌పల్లి జూన్ 1, ప్రభాతవార్త;** అమ్మవారి ఆశీస్సులతో విజయం సిద్దిస్తుందని చేవేళ్ళ పార్లమెంట్ బీజేపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు కొండా విశ్వజిత్‌రెడ్డి, అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం రెండోవ వార్షికోత్సవం సందర్బంగా అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు పాల్గోన్నారు.

## భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించుకుపోతాయి

**- మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప నాగేష్ యాదవ్**



వట్టినాగుపల్లిలోని దుర్గామాత ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప నాగేష్ యాదవ్ దంపతులు.

**నార్సింగి, జూన్ 1 ప్రభాతవార్త :** నిత్యం భగవన్నామ స్మరణం చేయడం వలన సర్వ పాపాలు హరించుకుపోతాయని మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప నాగేష్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామంలో ఉన్న "దుర్గామాత" దేవాలయంలో వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య అభిషేకాలు, కలశ పూజలు యజ్ఞం, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప నాగేష్, మాజీ ఎంపిటిసి గొల్ల నాగేష్ యాదవ్ దంపతులు ఈ ఆలయంను తమ సొంత నిధులతో ఆగమశాస్త్రానుసారంగా నిర్మించారు. శనివారం నిర్వహించిన పూజలలో పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొని అమ్మవారి కరణా, కటాక్షాలకు పాత్రులయ్యారు. అమ్మవారి నామ స్మరణంతో, దుర్గామాతను స్తుతించే భక్తిగీతాలాపనతో ఆ ప్రాంతమంతా పావనమైపోయింది. ఈ సందర్భంగా స్వరూప నాగేష్ యాదవ్ దంపతులు మాట్లాడుతూ అమ్మవారి ఆలయం నిర్మాణం మా చేతులపై జరుగడం మా పూర్వజన్మ సుకృతమేనని తెలిపారు. మహిమాన్విత అమ్మవారు కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తుందన్నారు. ఈ దేవాలయంకు వచ్చే భక్తుల కోసం భవిష్యత్తులో మరిన్ని వసతులు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో వందలాది మంది భక్తజనం, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ రైల్వే ట్రాక్‌పై వ్యక్తి మృతదేహం..

**జీడిమెట్ల, జూన్ 1, ప్రభాతవార్త :** వికారాబాద్ రైల్వే పోలీసులు శనివారం తెల్లవారుజామున వికారాబాద్ రైల్వే ట్రాక్‌పై ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆ వ్యక్తి ట్రైన్‌కు ఎదురుగా వెళ్లి ఆత్యహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి దగ్గర ఒక డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌ఫోటో లభ్యమైందని, ఇతను డ్రైవింగ్ లైసెన్సుపై సూరారంకి చెందిన చిరునామా ఉండడంతో అతను సూరారంకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఎవరైనా ఈ చనిపోయిన వ్యక్తిని గుర్తిస్తే వికారాబాద్ రైల్వే పోలీసులను 9989355134 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని తెలియజేశారు.

# తప్పతాగి యువకుల వీరంగం

**-కూల్‌డ్రింక్స్ బాటిల్స్‌తో దాడి**

**ఉప్పల్, జూన్ 1 ప్రభాతవార్త :** తప్పతాగిన కొందరు యువకులు ఉప్పల్‌లోని ఒక టిపిన్ సెంటర్ వద్దకు వచ్చి అర్థ రాత్రి నడిరోడ్డుపై గొడవ పడి హంగామా సృష్టించిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్‌కు చెందిన ఆదిత్య 24 ప్రైవేటు ఉద్యోగం చేస్తుంటాడు. అయితే అతని స్నేహితుడి పెళ్లి రోజు వేడుక ఉండడంతో తన స్నేహితులైన నాచారంకు చెందిన సౌమిక్ 20, నాగోల్‌కు చెందిన వంశీలతో కలిసి రాత్రి వరకు వివిధ ప్రాంతాల్లో తిరిగి టిఫిన్ చేసేందుకు ఉప్పల్‌లోని ఒక బిర్యానీ హోటల్ వద్దకు వచ్చారు. బిర్యానీ హోటల్ పక్కనే ఉన్న ఒక టిపిన్ సెంటర్‌లో టిపిన్ చేసి చేతులు కడుకునే సమయంలో అక్కడే ఉన్న ఉప్పల్ విజయపురికాలనీకి చెందిన సాయికిరణ్‌పై నీరు పడడంతో గొడవ పడ్డారు. దీంతో సాయికిరణ్ అతని స్నేహితులు శాంతినగర్‌కు చెందిన ప్రశాంత్, హనుమసాయినగర్‌కు చెందిన నవీన్, ఇందిరానగర్‌కు చెందిన భరత్ అలియాస్ బబ్లూ, దిగంబర్‌లు కలిసి మద్యం మత్తులో గొడవకు దిగారు. దీంతో వివాదం పెద్దది కావడంతో సాయికిరణ్ అక్కడే ఉన్న కూల్ డ్రింక్స్ బాటిల్‌తో ఆదిత్యను మూడు చోట్ల పొడిచినట్లు తెలిపారు. అతనికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో యువకులు నడిరోడ్డుపై వీరంగం సృష్టించడంతో స్థానికంగా కలకలం రేగింది. గొడవ పడిన యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువకులు గంజాయి సేవించినట్లు పిర్యాదులు రావడంతో దీనిపై కూడా విచారణ చేస్తున్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**బేగంపేట జూన్ 1, ప్రభాతవార్త :** బేగంపేట ఫ్లై ఓవర్ పక్కనే ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ లో జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మే నెల 31వ తేదీన ఉదయం గం 9.30నిల సమయంలో కానిస్టేబుల్ జె.సంతోష్ విధులు నిర్వహిస్తున్న సమయంలో దయల్ 100కు కాల్ వచ్చింది. బేగంపేట ఫ్లై ఓవర్ పక్కనే వరుణ్ మోటార్స్ పక్కనే సుమారు 35సంవత్సరాల వయస్సున్న వ్యక్తి పడిపోయి ఉన్నాడని సమాచారం వచ్చిందన్నారు. వెంటనే అక్కడికి చేరుకుని 108సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న 108సిబ్బంది అతన్ని పరిశీలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిపారన్నారు .మృతుని వయసు 35సంవత్సరాలు ఉంటుందని, ఎత్తు 5.5అడుగులు, బ్రౌన్ కలర్ గీతలున్న చొక్కా, డ్రాయర్‌తో ఉన్నాడన్నారు. అయితే మృతుడు అప్పటికే మూడు రోజులు గా అక్కడే ఉంటూ భిక్షాటన చేసినట్లు స్థానికులు తెలియజేసారన్నారు. మృతుని వివరాలు తెల్సిన వారు బేగంపేట పోలీస్‌స్టేషన్ లో సంప్రదించాలని ఎస్సై జయచందర్ తెలియజేసారు.

## ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : సునీతా రెడ్డి



తాడ్‌బండ్ హన్‌మాన్ దేవాలయంలో పూజలు చేస్తున్న పట్నం సునీతా రెడ్డి

**కంటోన్మెంట్,జూన్ 1 ప్రభాతవార్త:** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి తెలిపారు. హన్‌మాన్ జయంతిని పురస్కరించుకొని కంటోన్మెంట్ తాడ్‌బండ్ హన్‌మాన్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి అమరేందర్ రెడ్డి, బద్ధం బల్వంత్ రెడ్డి,సదానంద్, మారుతీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో ఈటెల రాజేందర్



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఈటెల రాజేందర్

**పేట్ బషీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త**

హనుమాన్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెంకటేశ్వర కాలనీ వెస్ట్, జైరాం నగర్‌లలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి, బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్, బీజేపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఆంజనేయ స్వామిని దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, సతీష్ చక్రవర్తి, కృష్ణవేణి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సాయిలు, శ్రీను ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, మహేష్‌గౌడ్, బాబీ నీలా, వర్మ, శ్రవణ్, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ డెలివరి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**సైఫాబాద్, జూన్ 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో గత కొన్ని సంవత్సరాలుగా ఇండియన్, హెచ్‌పి, భారత్ ఏజెన్సీలలో పని చేస్తున్న గ్యాస్ డెలివరి కార్మికులకు యాజమాన్యాలు కనీస వేతనాలు చెల్లించకుండా దోచుకుంటున్నాయని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఆరోపించారు. కార్మికులకు న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు తమ సొంత వాహనాలపైన గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నారని ఏజెన్సీలు ఒక్క రూపాయి కూడా వేతనం చెల్లించకపోవడంతో వినియోగదారుల నుంచి కొంత డబ్బులు వసూలు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని అన్ని గ్యాస్ ఏజెన్సీలకు అసోసియేషన్ ఉండగా కార్మికులకు యూనియన్ ఉండరాదని, కక్షగట్టి వేదింపులకు గురిచేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. గ్యాస్ ఏజెన్సీలకు కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలిండర్‌కు 33 రూపాయల 43 పైసలు కార్మికునికి చెల్లిస్తున్నదని, గ్యాస్ ఏజెన్సీ దారులు కార్మికులకు ఆ డబ్బులు చెల్లించకుండా వినియోగదారుల నుంచి వసూలు చేసుకోమని చెప్పడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. కార్మిక శాఖ, సివిల్ సప్లయి శాఖ తక్షణమే జోక్యం చేసుకుని డెలివరీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రానున్న రోజుల్లో ఫీస్ట్‌బాల్ పోటీలకు క్రేజ్ : జంపనప్రతాప్



బోయిన్‌పల్లిలో ఫీస్ట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న జంపనప్రతాప్

**కంటోన్మెంట్,జూన్ 1 ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో ఫీస్ట్‌బాల్‌కు ప్రత్యేక క్రేజ్ పెరుగుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, ఫీస్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ జంపనప్రతాప్ తెలిపారు. తెలంగాణ ఫీసస్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బోయిన్‌పల్లి క్రీడా మైదానంలో నిర్వహించిన 3వ ఇంటర్ డిస్ట్రిక్ జిల్లా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీల్లో తెలంగాణలోని 15 జిల్లాల నుంచి 15 జట్లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ప్రతిభకనబర్చిన క్రీడాకారులకు ధృవీకరణ పత్రాలు, మెడల్స్‌ను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు జగన్‌మోహన్ గౌడ్, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభుకుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు భరత్, అజిత్, శ్రీకాంత్, వర, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత మంచినీటి సరఫరాకు చర్యలు : ప్యారసాని శ్యామ్

**కంటోన్మెంట్,జూన్ 1 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 7వ వార్డు పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో తాగునీటిలో మురుగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కంటోన్మెంట్ బోర్డు మజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన తిరుమలగిరి చౌరస్తా, గన్‌రాక్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటిలో మురుగునీరు కలుషితం అవుతుందని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. తాగునీటిలో మురుగునీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు జలమండలి అధికారి శషాంక్ దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రుక్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆహ్వానం



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సన్మానిస్తున్న సత్యంశ్రీరంగం

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 1, ప్రభాతవార్త**

జూన్ 6 నుంచి 8 వరకు జరిగే 47వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు హాజరు కావలసిందిగా కోరుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు టీపీసీసీ నాయకులు డాక్టర్ సత్యం శ్రీరంగం ఆహ్వాన పత్రం శనివారం అందజేశారు. గడ్డం ప్రసాద్ కుమార్‌కి వారి అధికారిక నివాసంలో కలిసి హైదరాబాద్ హయత్ నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ ఎడ్యుకేషనల్ అకాడమీలో జూన్ 6 నుంచి 8 వరకు జరిగే 47వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు హాజరు కావలసిందిగా తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం విజ్ఞప్తి చేశారు.



సుబ్రమణ్య స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక



1వ వార్డు జయనగర్‌లో పూజలు చేస్తున్న జంపన



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### మోండా డివిజన్‌లో

**కంటోన్మెంట్,జూన్ 1 ప్రభాతవార్త:** హన్‌మాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం మోండా డివిజన్‌లోని మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం భక్త హన్‌మాన్ దేవాలయం, మోండా మార్కెట్‌లోని పంచముఖి హన్‌మాన్ దేవాలయంలో నిర్వహించిన హన్‌మాన్ జయంతి వేడుకలకు మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ దేవాలయాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు.

### జయనగర్‌లో

కంటోన్మెంట్ 1వ వార్డు జయనగర్ కాలనీలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శివసాయిరామ్ దేవాలయం 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గోపూజా, గణపతి పూజా, అఖండ దీపారాధన, రుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార ్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్, శ్రీకాంత్, వర, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### నిజాంపేట్‌లో

**నిజాంపేట్, జూన్ 1, ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మంజీర వాటర్ ట్యాంక్ సమీపంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో గల భక్తాంజనేయ స్వామిని అలాగే నిజాంపేట్ బస్‌స్టాప్ సమీపాన గల శ్రీ అభయాంజనేయ స్వామి వారిని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకున్నారు. ఇరు ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాస్‌రావు, మామిళ్ళపల్లి శ్రీనివాస్, వంశీ, కొలన్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కుత్బుల్లాపూర్ గ్రామంలో

పేట్ బషీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో, శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం శ్రీ హనుమాన్ భక్తమండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలకు రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం .ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ ఆంజనేయస్వామి ప్రజలందరికీ శక్తిని, ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నానన్నారు.కార్యక్రమంలో శ్రీ హనుమాన్ భక్తమండలి కార్యవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### మల్లాపూర్,నాచారం డివిజన్లలో

**నాచారం, జూన్ 1 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం నాచారం, మల్లాపూర్ డివవిజన్లలో ఉన్న ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. ఆంజనేయుడిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఎ్రహునగర్ కాలనీలోని శ్రీఆంజనేయ స్వామిని మల్లాపూర్ కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైళ్ల ప్రవీణ్, శ్రీనివాస్, గణేష్, రాంచందర్, సబితా, రఘు పాల్గొన్నారు.

### వివేక్‌నగర్‌లో

**చిక్కడపల్లి, జూన్ 1ప్రభాతవార్త:** వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం కార్య నిర్వహణాధికారి మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా స్వామివారికి సింధూర అభిషేకం, మన్యుసూక్త పంచామృత క్షీరాభిషేకం, ఆకుపూజ, వడమాల వంటి సేవా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో హాజరైన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా దేవాలయం నిర్వాహకులు నిర్వాహకులు ఏర్పాట్లు తీర్థప్రసాదాలను అందించారు. అంతకుముందు ఆలయాన్ని బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్ తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయం అర్చకులు కందాళ వెంకటాద్రి, కె.కృష్ణమూర్తి, ఎస్‌బివిఎస్.ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ విలువల ఆధారంగా పుస్తకాలు మరిన్ని రావాలి

**-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ప్రధాన కార్యదర్శి ఎల్వీ.సుబ్రహ్మణ్యం**

**చిక్కడపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:**

కుటుంబ విలువలు, మానసంబంధాలు అంశాల ఆధారంగా పుస్తకాలు మరిన్ని రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ప్రధాన కార్యదర్శి ఎల్వీ.సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం రాత్రి బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో తురగా ఫౌండేషన్, సాధన ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత స్వర్గీయ పోతరాజు శ్రీరామారావు రచించిన 'కథానికలు, వ్యాసాలు, ఆకాశవాణి' ప్రసంగాల సంకలనాలతో రూపొందించిన పుస్తకావిష్కరణ సభ చెన్నూరు ఎమ్మెల్యే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.వినోద్ అధ్యక్షతన జరిగింది. 'మేలుకొన్న జ్ఞాపకాలు' పేరుతో రూపొందించిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎల్వీ.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కుటుంబ విలువలు, మానవ సంబంధాల గురించిన అమూల్యమైన విషయాలు ఈ పుస్తకంలో నిక్షిప్తమై ఒకనాటి కథలను సంకలనంగా ప్రచురించడం అనేది పితృరుణం తీర్చుకోవడం వంటిదన్నారు. పుస్తకపఠనం పట్ల ఆసక్తి సమాజంలో సన్నగిలిపోతోందని భావిస్తున్న తరుణంలో ఇటువంటి పుస్తకావిష్కరణలు, సభలు జరగడం పాత కథలను తిరిగి ప్రచురించి ప్రజాబాహుళ్యంలోకి తీసుకురావడం మంచి సంప్రదాయమన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.వివేక్ మాట్లాడుతూ మానవ సంబంధాల్లో విలువలను జ్ఞాపకాలుగా నెమరు వేసుకుని భవిష్యత్తు తరాలకు అందించడం ఎంతో అవసరమన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల కార్యదర్శి జి.వినోద్ మాట్లాడుతూ రచయితతో తనకున్న చిరకాలపు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. యువభారతి వ్యవస్థాపక సమన్వయకర్త, అధ్యాపకుడు డాక్టర్ వంగపల్లి విశ్వనాథం మాట్లాడుతూ అర్ధవంతమైన జీవితం జీవించడం అనేది ఎంతో అత్యవసరమని అన్నారు. ఇందుకు పోతరాజు శ్రీరామారావు ఆచరణాత్మకంగా ఈ విషయాన్ని జీవించి చూపారన్నారు.కార్యక్రమంలో సాధన ట్రస్ట్, తురగా ఫౌండే షన్ వ్యవస్థాపక ట్రస్టీ పి.వి.రమణకుమార్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మేలుకొన్న జ్ఞాపకాలు' పేరుతో రూపొందించిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ.సుబ్రహ్మణ్యం, చిత్రంలో ఎమ్మెల్యేలు జి.వివేక్, జి.వినోద్, పి.వి.రమణకుమార్ తదితరులు

## పదవ తరగతి టాపర్‌కి నగదు ప్రోత్సాహకం అందించిన బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్



ఛార్మికకు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్న కుమార్ యాదవ్

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 1, ప్రభాతవార్త**

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రాంతానికి చెందిన ఎస్ మురళీ కృష్ణ కుమార్తె ఛార్మిక షంషీగూడ ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ విద్యార్థినిని శాలువాతో సన్మానం చేసి నగదు ప్రోత్సాహకాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలు చదువు అవనికే అందం అన్నారు. అమ్మాయిల చదువుల శాతం పెంచడం కోసం భారత ప్రధాని నరేంద్రమోడీ బేటి బచావో, బేటి పడావో అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. పేద కుటుంబానికి చెందిన ఛార్మిక అరకొర వసతులతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివి మెరిట్ సాధించడం తల్లిదండ్రులకు గర్వకారణం అన్నారు. పిల్లలందరూ చెడు అలవాట్లకు అలవాటు పడకుండా చదువులలో రాణించడానికి తల్లిదం డ్రులు కృషి చేయాలన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా డివిజన్‌లో ప్రభుత్వం పాఠశాలలో చదివి టాపర్‌గా నిలిచే విద్యార్థులందరికీ ప్రోత్సాహకాలను అందిస్తామన్నారు.

# నాట్యానికి స్వరజతుల సంగీతం అవసరం

**-రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర**

**చిక్కడపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:**

నాట్యానాకి, నాట్యరూపకాలకు స్వజతుల మిళితమైన సంగీతం అవసరమని రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర అన్నారు. శనివారం ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి 65వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత రీతుల ప్రసంగ పరంపర' పరిశోధనాత్మక ప్రసంగాల కార్యక్రమం త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, సమన్వయకర్త నిష్టల సుధామాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర సంగీత నాటక అకాడమి ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కారగ్రహీత శ్వేతాప్రసాద్ 'నృత్యసంగీతం' అంశంపై సోదహారాన ప్రదర్శనా సహిత ప్రసంగం చేశారు. జి.వసుంధర మాట్లాడుతూ నాట్యానికి సంగీతం ప్రాణమని, నృత్యానికి భావయుక్తంగా శాస్త్రీయ బాణిలో పాటపాడవలసి ఉంటుందని సుధామాల వివరించారు. శ్వేత ప్రసాద్ తన ప్రసంగంలో నర్తకులు తాము చేస్తున్న నాట్య అంశాలకు సంబంధించిన సాహిత్యాన్ని అర్థం చేసుకున్నప్పుడు నాట్య రసభరితం అవుతుందని, జయదేవుని అష్టపదులు, దీక్షితార్ కృతులు, త్యాగయ్య కీర్తనలు గురించి వివరించారు. సంగీత క్షీరసాగరం స్థాపకుడు ఆనంద్‌మోహన్, తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వర వేదాంతవర్ధిని కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ నందూరి విద్యారణ్య స్వామి, నృత్యగురువులు నిష్టల సుధామాల, డాక్టర్ ఇందిరా హేమ, వి.వాణీ రమణ, శ్రీలత నారపదాసు తదితరులు పాల్గొన్నారు.



భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత రీతుల ప్రసంగ పరంపర' కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

## పండుగలు సనాతన ధర్మానికి ప్రతీకలు

**-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా**

**చిక్కడపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:** పండుగలు ప్రాచీన సనాతన ధర్మానికి, సంప్రదాయానికి ప్రతీకలుగా నిలుస్తాయని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా అన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం వీధిలో హనుమాన్ భారీ విగ్రహం వద్ద బాలాజి భక్త సమాజం,స్థానిక మాజీ కార్పొరేటర్, టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పలుస బాల్‌రాజ్‌గౌడ్, రామ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు డి.చంద్రమోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనం తరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సాయిబాబా ప్రారంభించారు. పండు గలను భక్తి శ్రద్దలతో, సంప్రదాయలతో జరుపుకోవాలన్నారు. హిందూధర్మాన్ని పరిఢవిల్లాలంటే ఇటువంటి పండగలను జరుపుకోవడం వల్లనే సాధ్యమవుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రమేశ్, సాగర్ నాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పి.సాయిబాబా,పలుస బాల్‌రాజ్‌గౌడ్

## నిబద్ధతతో విధుల నిర్వాహణతో ఉత్తమ ఫలితాలు

**-ఎక్జిక్యూటివ్ ఇంజనీరు కృష్ణచైతన్య**

**కుత్బుల్లాపూర్, జూన్ 1 ప్రభాతవార్త**

వృత్తిపట్ల అభిమానంతో పాటు బాధ్యతాయుతంగా పనిచేసే క్రమశిక్షణ ఏస్థాయి ఉద్యోగినైనా గుర్తింపు లభించేలా చేస్తుందని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎక్జిక్యూటీమ్ ఇంజనీరు కృష్ణచైతన్య అన్నారు. గ్రేటర్‌హైదబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎక్జికూటీవ్ ఇంజనీరుగా 2018లో చేరిన ఆయన సుమారు ఆరేళ్ళ ఎక్జిక్యూటీమ్ ఇంజనీరుగా బాధ్యతలు నిర్వహించి పదవీవిరమణ చేశారు. మొత్తం 61సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానంలో ఎదుర్కొన్న సమస్యలు, సవాళ్లను ఆయన తోటి ఉద్యోగులు, కార్మికులతో కలిసి పంచుకున్నారు. మంత్రులు, ఎంఎల్ఎలతో పాటు వివిధస్థాయి ఉన్నతాదికారుల వద్ద వారివారి స్వభావాన్ని బట్టి పనివిధానాన్ని అలవర్చుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలపై పూర్తి అవగాహణతో పాటు ఎప్పటిసమస్యకు అప్పటి తక్షణ నిర్ణయాలద్వారా సమస్య చిన్నదిగా వున్నప్పుడే దృష్టి కేంద్రీకరించి పరిష్కారానికి కృషిచేయాలని దీనిద్వారా ప్రజలకు, ఇటు అధికారులకు ఉపశ మనం కలుగుతుందన్నారు. వికారాబాద్‌లో తాను మొదటిపోస్టు తీసుకున్నప్పటినుండి పదవీ విరమణ చేసేవరకు ఎంతోమంది మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నదికారుల సూచనలు, సలహాలమేరకు పనిచేస్తూనే కొన్ని సందర్భాలతో కీలకనిర్ణయాలద్వారా సమస్య పరిష్కారానికి తీసుకునే నిర్ణయాలను విని అభినందించేవారని ఇలాంటి కీలకనిర్ణయాత్మక శక్తిగా ఎదిగే అవకాశం వుంటుందన్నారు.ఈసందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ సూపరింటెండెంట్ ఇంజనీరు చిన్నారెడ్డి, కుత్బుల్లాపూర్ సర్కిల్ తోపాటు గాజులరామారం సర్కిల్‌ళ్లకు చెందిన కాంట్రాక్టర్లు,ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొని ఎగ్జికూటీవ్ ఇంజనీరుగా పదవీవిరమణ చేసిన కృష్ణచైతన్యకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## పేద ప్రజలకు మంచి వైద్యాన్ని అందించాలి : మంత్రి దామోదర రాజనర్సింహ

**జీడిమెట్ల, జూన్ 1, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం మహాదేవపురంలో లలిత 100 బెడ్ మల్టీ ఫెసిలిటీ హాస్పిటల్‌ను శనివారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సిలరాపు దామోదర రాజనర్సింహా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి, జంట సర్కిళ్ల కార్పొరేటర్లు రావుల శేషగిరి, కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, గుడిమెట్ల హేమలత సురేష్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి సొంటిరెడ్డి పున్నారెడ్డి, వైఎస్సీఏ అధ్యక్షులు దంపబోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ చేవేళ్ల ఇంచార్జీ భీమ్ భరత్‌ల చేతుల మీదుగా ఘనంగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ స్థానిక ప్రజలకు అందుబాటులో ఒకమంచి ఆసుపత్రి ఉంచాలనే లక్ష్యంతో లలిత హాస్పిటల్ వారు గాజులరామారం మహాదేవపురంలో అత్యాధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్యులతో ఇంత పెద్ద ఆసుపత్రినీ ప్రారంభించడం ఎంతో సంతోషకరమని అన్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఫీజులను తీసుకుని మంచి వైద్యాన్ని అందించాలని ఆయన ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాస్తూరి బాలరాజ్, విజయ్‌రామిరెడ్డి, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, దరువు అంజన్న, ఎస్.సంజీవరెడ్డి, లలిత హాస్పిటల్ సీఈఓ హరీష్‌రెడ్డి, ఎండీ వై.యాదగిరిరెడ్డి, కోఆర్డినేటర్ పట్నాల జానకిరామయ్యలు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరిలో సునీత మహేందర్‌రెడ్డి విజయం తథ్యం

**-టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 1, ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరిలో పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి విజయం తథ్యమని టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్న దృష్ట్యా శనివారం మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో మేడ్చల్, మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి, కంటోన్మెంట్, ఉప్పల్, ఎల్‌బి నగర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల నుంచి కౌటింగ్ ఏజెంట్లుగా వెళ్తున్న వారికి అవగాహన సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేదర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్, ఉప్పల్, కూకట్‌పల్లి నియోజకవర్గాల ఇంచార్జీలు కొలన్ హన్మంత్‌రెడ్డి, మందుముల పరమేశ్వర్‌రెడ్డి, బండి రమేష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతిరెడ్డి, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు లక్ష్మీకాంత్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, వెంకట్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## సేవాగుణాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

**చిక్కడపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్, బిఆర్ఎస్ నేత ముఠాజైసింహా అన్నారు. శనివారం వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో హనుమజ్జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ప్రముఖ సంఘసేవకులు పి.రోహిత్ కుమార్, రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో సినీనటులు మాణిక్, వివిధ పార్టీల నాయకులు ఆకుల శ్రీనివాస్, గణేష్, జానకీ సుధాకర్, శ్యామ్‌సుందర్, రవిశంకర్‌గుప్త, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, రాకేశ్‌కుమార్, గుండు సురేందర్, జైయువసేన అధినేత శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అన్నిదానాలలో కంటే అన్నదానం ఎంతో గొప్పదన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని ప్రోత్సహించాలన్నారు.


**IN THE COURT OF THE HON'BLE Ist ADDL JUNIOR CIVIL JUDGE CUM-V ADDL METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT L.B.NAGAR**
**O.S.No. 76 of 2024**

Between:-
**Kenguri Anjaneyulu & 4 others**
**...Petitioner/Plaintiffs No. 1 to 5**
AND
**1. State of Telangana,** Rep. by The Tahsildar, Uppal Mandal
**2. All Concerned**
**...Respondents/Defendants**

To
**ALL CONCERNED**
Take notice that the Plaintiff No.1 to 5 filed the above Suit for Declaration to declare that the Plaintiff No.1 to 5 herein are the absolute Owners and Possessors to the extent of their in the **SUIT SCHEDULE PROPERTY** being the Legal Heirs and Successors of **Late Kenguri Narasamma** W/o Kenguri Anjaneyulu who died on **12-01-2021.** If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 14/06/2024at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

**SCHEDULE OF PROPERTY**
All that part and parcel of house bearing No.4-4-60, Plot No.36, Eastern part, Survey No.147, adm., 100 Sq.Yards or 83.6Sq Mtrs, situated at Boduppal village and Grama Panchayath, Uppal Mandal, RR Dist now in Medchal-Malkajgiri Dist under S R O Uppal and house having boundaries NORTH: Plot No.35, SOUTH: 30'-0" Wide Road, EAST: Plot No.37, WEST: Plot No.36 Part, and bounded by: North: Plot No.35, South: 30'-0" Wide road, East: Plot No.37, West: 36 Part Wide road.

(BY ORDER OF COURT)
**Sd/- MADUGULA HARI PRASAD NARENDER, Advocates**
Hyderabad.
**Counsel for the Plaintiffs**



**PUBLIC NOTICE**

The public in general is hereby informed that Smt. Madeela Shantamma, W/o late M. Chandraiah, Resident at H.No. 2-11-134, Sri Nagar Colony, Beerappagadda, Uppal, is offered to sell to my client Plot No.7, bearing H.No. 2-11-134, H.No.2-11-134/1/NR, admeasuring 122 Sq Yards or equalant to 102 Sq. Mtrs, in the name of Sri. Buthkuri Vikram Goud, and Sri. Genkuntla Karthik Goud, R/o. H.No.2-9-180/52, Bharath Nagar, Uppal.

Smt. Shantamma, claims that she is the absolute owner of the said property and has assured us that they are in possession of the said property. She has further assured that she has clear & marketable title and the said property is free from all encumbrances & she has full rights to sell the said property. That Madeela Shantamma, decided to sell the said property to my client & received some amount as a part payment.

We are investigating the title of the owner(s) of said property. Any person having any right, title, interest, claim or demand whatsoever in respect of the said property, by way of sale, inheritance, bequest, exchange, possession, succession, mortgage, lien, lease, gift, development right, Maintenance, lis pendency or otherwise howsoever in respect of the same, shall intimate the objection in writing to the undersigned with supporting documents thereof within **7 days** from the date of publication of this notice, failing which the sale transaction shall be completed without any reference to such right, title, interest, claim or demand & the same shall be deemed to have waived to all intents & purposes.

**Sd/-**
**M/S. Nomula Prasana Kumar (Advocate)**
2-3-35/4/A, Devilal Complex, Main road Uppal, Medchal-Malkajgiri Dist.
**Ph.No.6301142868**

# ఘనంగా శ్రీ అభయాంజనేయస్వామి జయంతి వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నేతలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, జూన్ 1 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని అభయాంజనేయస్వామి ఆలయాల్లో అంజనేయస్వామి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ చిలుకానగర్ గుట్టపై కొలువుదీరిన శ్రీ అభయాంజనేయస్వామి ద్వితీయ వార్షికోత్సవాలు సందర్భంగా ఆలయ ధర్మకర్త, దేవాలయ శాశ్వత కమిటి సభ్యులు గుడి స్వర్ణ మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా శుక్రవారం శ్రీ లక్ష్మీగణపతి ఆరాధన పూజాక్రతువు, శనివారం శ్రీ లక్ష్మి గణపతి, గోలక్ష్మి ఆరాధన, గణపతి పూజ, పుణ్యావాహచనం, అఖండ దీపస్థాపన, అంకురార్పణం, పంచామృత ఏకాదశ మన్యుసూక్త, అభిషేకం, సహస్ర తమలపాకులతో సహస్రనామార్చన, మన్నుసూక్తహనం, హనుమాన్ జయంతోత్సవం, ఆభయ అంజనేయస్వామి దివ్య దర్శనం, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జి.వెంకటరమణశర్మ పంతులు, బిఆర్ఎస్ నేతలు గజ్జెల సత్యరాజ్‌గౌడ్, కొంపల్లి రవీందర్, పల్లె నర్సింగ్‌రావు, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, తిరుమలేష్, వద్మూరి రాజయ్య, అశోక్‌చారి, సంతోష్‌రెడ్డి, వీరారెడ్డి, పలువురు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. బీరప్పగడ్డ హనుమాన్ ఆలయంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజారు రామరాజుగౌడ్, లింగంపల్లి రామకృష్ణ, బజారు నవీన్‌గౌడ్, దేవిరెడ్డి, రమాకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల్ ఎన్‌జిఆర్ఐ ఆలయంలో...** ఉప్పల్ ఎన్‌జిఆర్ఐ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్‌జిఆర్ఐ శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం, బీరప్ప గడ్డ తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో భాగ్యలక్ష్మి, శ్రీకాంత్ అర్చకులు, రవీంద్రశర్మ, సంతోష్, బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్, కె.జగన్, మహంకాళి నరసింహ, బజారు రామరాజుగౌడ్, ఆకుల మహేందర్, జెట్ట కిషోర్, నిరంజన్, బాలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ జయంతి సందర్భంగా కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ పూజారులు (ప్రభాతవార్త, సైదాబాద్)

## వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు



కాలువలను పరిశీలిస్తున్న ఉప కమిషనర్ యాదయ్య

**హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త :** రాబోవు వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వ వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని హయత్ నగర్ ఉప కమీషనర్ డాక్టర్ తిపర్తి యాదయ్య పేర్కొన్నారు. రానున్న వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా నాగోలు బండ్లగూడ మనసురాబాద్ చెరువు పరివాహక ప్రాంతాల నాళాలను జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ఉప కమిషనర్ యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు చుట్టుప్రక్క కాలనీలలోకి నీళ్లు నిలువ ఉండకుండా, చెరువుల నుండి వెలువడు నాళాలలో పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర చెత్త పదార్థాలను తొలగించడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో కాలువల నుండి నీరు సాఫీగా బయటకు వెళ్లడానికి కల్వర్టుల దగ్గర చెరువుల తూములు, అలుగుల వద్ద వృధాను అత్యవసరంగా క్లీనింగ్ చేయడానికి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, శానిటరీ సూపర్వైజర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏఈ రాకేష్ పాల్గొన్నారు.

## రంజిత్‌రెడ్డి గెలవాలని జిల్లెలగూడ శ్రీవారి ఆలయంలో కాంగ్రెస్ పూజలు

**సరూర్‌నగర్, జూన్ 1 ప్రభాతవార్త:** చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి విజయం సాధించాలనీ అదే విధంగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కోరుతూ శనివారం జిల్లెలగూడలోని చారిత్రక శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 19వ డివిజన్ కార్పొరేటర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బైగళ్ళ బాలమణి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గజ్జెల రాంచందర్, అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్, కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి, నాయకులు చల్లా బాల్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, పల్లె జంగయ్యగౌడ్, బైగళ్ళ ఓం ప్రకాశ్, ఎరుకల రవిగౌడ్, కాళ్ళ కుమార్, సంతోష్, సిద్దేశ్వరచారి, పరశురాం, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ వీరాంజనే స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి

**సరూర్‌నగర్, జూన్ 1 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ పాత గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి ఘనంగా జరిగింది. కార్పొరేషన్ 1వ డివిజన్ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో హనుమంతునికి తమలపాకు ఆకు సేవ, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సామ సంజీవరెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బంగారు అనితారాణి ప్రభాకర్‌లతో పాటు భీమిడి జంగారెడ్డి, గౌర శ్రీనివాస్, సామ ప్రభాకర్‌రెడ్డి, కమీషనర్ రఘు, ఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎఇ వనజ, ఎఇఇ వినీత్‌గౌడ్‌లతో పాటు పలువురు ఆలయంలో పూజలు చేశారు.

## బడంగ్‌పేట్ మున్సిపాలిటీ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్‌కు మాతృ వియోగం

**సరూర్‌నగర్, జూన్ 1 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్‌కు మాతృవియోగం కలిగింది. ఆయన మాతృ మూర్తి ఇబ్రాం నర్సమ్మ (90) వృద్దాప్య అనారోగ్య కారణాలతో శుక్రవారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచారు. అయితే శేఖర్ తల్లి మృతి చెందారని తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు బాలాపూర్‌లోని వారి నివాసానికి వచ్చి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం శేఖర్‌ను పరామర్శించారు.

## మామిడిపల్లి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో కెఎల్ఆర్ పూజలు



మామిడిపల్లి పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న లక్ష్మారెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 1 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆదిల్ల జంగయ్యలతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా అల్మాస్‌గూడలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ బోయపల్లి రాఘువేందర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్గారి శ్రీపాల్‌రెడ్డి, రామిడి కృష్ణారెడ్డి, దిండు శ్రీనివాస్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తార్నాకలో హనుమాన్ జయంతి వేడుకలు



భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న బండకార్తిక రెడ్డి, బండ చంద్రారెడ్డి

**తార్నాక, జూన్ 1 ప్రభాతవార్త :** తార్నాక చౌరస్తాలో ఉన్న లక్ష్మిగణపతి దేవాలయంలో మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర నాయకురాలు బండ కార్తిక చంద్రారెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఉదయం 6 గంటల నుంచి ఆంజనేయ స్వామికి క్షీరాభిషేకం సింధూర అలంకరణ ఆకు పూజ, అర్చన, సర్వసేవ తధితర పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ బండ కార్తికరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరు ఆంజనేయుని కృపతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం బండ శివా రెడ్డి సారథ్యంలో తార్నాక చౌరస్తాలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సుమారు వేల మంది పాల్గొన్నారు. జయంతి వేడుక మహాజాతరను తలపించింది. ఈ కార్యక్రమానికి ఆలయ నిర్వాహకులతో పాటు వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాదర్‌గుల్‌లో బాలల కథల సంపుటి ఆవిష్కరణ

**సరూర్‌నగర్, జూన్ 1 ప్రభాతవార్త:** బాలల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే బాలలకథల సంపుటి ఆవిష్కరణ శనివారం నాదర్‌గుల్‌లో జరిగింది. ప్రముఖ బాల సాహితీవేత్త పైడిమర్రి రామకృష్ణ నాదర్‌గుల్ కథల పేరిట రచించిన బాలల కథల సంపుటిని బడంగ్‌పేట్ కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ సొసైటీ డైరెక్టర్ తోట ప్రతాప్‌రెడ్డి, మంత్రి కృష్ణ, చేగూరి అమరేందర్‌రెడ్డి, తోట అరవింద్‌రెడ్డి, లాలం మహేందర్‌యాదవ్, నిమ్మల రవికాంత్‌గౌడ్, యాతం వెంకటేశ్ యాదవ్, నర్సింగ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను త్వరగా అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వినతి



మల్‌రెడ్డి రామిరెడ్డిని కలిసిన ఉద్యమకారుడు కొంతం యాదిరెడ్డి బృందం

**తుర్కయంజాల్, జూన్ 1 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల పోరం అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో మల్‌రెడ్డి రామ్‌రెడ్డిని కలిసి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని త్వరగా అమలు చేయాలని ఉద్యమకారులు ఆయనను కోరారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మా ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తుందని రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఆర్గనైజర్ కారింగుల నరేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గానీ శ్యామల, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బాబులాల్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



ఛైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డిని సన్మానిస్తున్న లింగాల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త:** శ్రీ హనుమజ్జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం స్వామివారికి సామూహిక శత సహస్ర నాగవల్లి పత్ర పూజ కార్యక్రమా ఘనంగా నిర్వహించారు. కొత్తపేట మారుతి నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి శ్రీ రాజరాజేశ్వరి శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో గత 5 రోజులుగా హనుమత్ జయంతి వేడుకలు భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శనివారం విశేషాభిషేకము నీరాజనం మంత్రపుష్పములు తదితర కార్యక్రమాలను దేవాలయం ప్రధాన అర్చకుడు గుండెపూడి సుధీర్ శర్మ నేతృత్వంలో నిర్వహించారు. హనుమంతుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. హనుమాన్ జయంతి ఉత్సవాలలో హైకోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళి, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, చైతన్యపురి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయం ప్రతినిధులు లింగాల నాగేశ్వర రావు, మురళీధర్ రావు, మల్లేశం, కామేశ్వరరావు, రాయుడు పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు



మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, జూన్ 1 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డాన్స్ గురువు డాక్టర్ గాయత్రి శేఖర్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వినాయక కౌతం, తక్కువేమి మనకు, రామకోదండరామ, శ్రీమన్నారాయణ, పలుకే బంగారమయేనా, వినరో భాగ్యము, వింతలు వింటివా, యశోధ, నాటక రంజినీ, పదవర్ణం, త్యాగరాజ కీర్తన తదితర అంశాలను కళాకారులు లక్ష్మి ప్రియ, సహస్ర, వైష్ణవి, రిధి, నిహారిక, హిరణ్య, ఈషా, సాన్విక, అదిత్రి, వైద్య సంకీర్త్, ఐశ్వర్య, లక్ష్మి, సుహాసిని, వెంకటస్తుతి తదితరులు తమ ప్రదర్శనలతో మెప్పించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దొంతుల మాణిక్‌రెడ్డి తదితరులు



మారుతీమందిర్‌లో పూజలు నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న భక్తులు



పూజలు నిర్వహిస్తున్న రమేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, జూన్ 1 ప్రభాతవార్త :** మలక్‌పేట నియోజకవర్గంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూసారాంబాగ్ డివిజన్ శాలివాహననగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, బొక్క మదుసూదన్‌రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ కమిటీ ఛైర్మన్ దొంతుల మాణిక్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జంగయ్యగౌడ్, వాల్మీకి, శంకర్, దార అశోక్‌రాజు, కొండల్‌రావు, రాములు, కిష్టయ్య, శ్రీనివాస యాదవ్, అర్చకులు శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

**మారుతి మందిర్‌లో...** దిల్‌సుక్‌నగర్‌లోని మారుతిమందిర్‌లో హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఇఒ సత్యనారాయణ, సూపర్‌వైజర్ గోవర్ధన్, అర్చకులు ప్రహ్లాద్‌జోషి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సలీంనగర్‌లోని శ్రీ షిర్డీ సాయి సంస్థాన్‌లోని హనుమాన్ ఆలయంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.



హనుమాన్ జయంతి సందర్భంగా మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఇందిరానగర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రబుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు సందర్శించి పూజలు నిర్వహించారు. (ప్రభాతవార్త, కుషాయిగూడ)

## ఘనంగా మీర్‌పేట్ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం



మీర్‌పేట్ పంచముఖ ఆంజనేయునికి పూజలు చేస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 1 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్ టిఎస్ఆర్ కాలనీలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ తృతీయవార్షికోత్సవం, హనుమాన్ జయంతి ఉత్సవం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు శ్రీకాంత శర్మ, అర్చకుడు వి.రాజేశ్వర్‌రావు సువర్చల సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి కళ్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన చేవెళ్ళ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి అందెల శ్రీరాములుయాదవ్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగదాసు, పంచముఖ ఆంజనేయ ఆలయ సేవా సమితి ఛైర్మన్ జిల్లెల ప్రభాకర్‌రెడ్డిలతో పాటు పెంద్యాల నర్సింహ, పస్నూరి బిక్షపతిచారి, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, కొండ్రు గౌరీశంకర్ పాల్గొన్నారు. అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మామిడిపల్లి గ్రామంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిది మద్ది రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి బైక్ ర్యాలీని ప్రారంభించారు.

## మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు లేకుండా చేస్తా : కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి



డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, జూన్ 1 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని చివరి కాలనీవరకు కనీస మౌళిక సదుపాయాలను కల్పించి ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని చత్రపతికాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన శనివారం పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన కాలనీవాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో మిగిలిన ప్రాంతాలలో కూడా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ చత్రపతి కాలనీలో పూర్తిస్థాయిలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని దీనికోసం ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

## తొర్రూర్‌లో ఘనంగా హనుమజ్జయంతి



హనుమాన్ మూల విరాట్టు

**తుర్కయంజాల్, జూన్ 1 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ పరిధిలో శ్రీ హనుమాన్ సేవవాహిని హనుమజ్జయంతి జయంతి సందర్భంగా అర్చన, అభిషేకం, ఆకుపూజ, సింధూర పూజ, అరటిపండ్లు సమర్పణ, వడమాల సమర్పణ, అప్పాల మాల సమర్పణ హనుమాన్ చాలీసా పారాయణం స్వామి వారి పూజ కార్యక్రమం జరుపుకున్నారు. వైద్యుల శ్రీకాంత్ పంతులు ఆధ్వర్యంలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పానుగంటి రేణుక ఉపేందర్‌లకు మంజూరైన డబల్ బెడ్ రూమ్ ఇంటి గృహప్రవేశానికి హాజరైన కుటుంబ సభ్యులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రబుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం. (ప్రభాతవార్త, కుషాయిగూడ)

## హనుమాన్ జయంతి సందర్భంగా మోహన్‌నగర్‌లో అన్నప్రసాదం వితరణ

**హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త:** హనుమాన్ యువసేన అధ్యక్షులు బోల్గం యశ్పాల్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ యువసేన జయంతి వేడుకలు మోహన్‌నగర్‌లోని బిజెపి పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. హనుమాన్ విగ్రహానికి పూజలు నిర్వహించి, భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్ట వెంకటేశం, కాట దాసు గౌడ్, కుల్కర్ణి, భాస్కర్‌గౌడ్, రాజేందర్, గౌరవ్‌షా, కిరణ్ కుమార్, వినోద్, సంప్రీతి, వరుణ్ సింగ్, అవినాష్, తరుణ్, వెంకటేష్, కుర్లపల్లి రాజు, అశోక్, యశ్వంత్, విష్ణు, మల్లికార్జున్, అజయ్ సింగ్, గణేష్, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## జయంతి వేడుకల్లో పాల్గొన్న ఈటల జమున

**హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా నాగోల్ డివిజన్ మమతనగర్ శివాలయంలో ఆంజనేయ స్వామివారికి మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులు ఏ కార్యం తలపెట్టిన, ఏ కష్టాల్లో మనం ఉన్న ధైర్యం కోసం ముందుగా తలుచుకునేది సాక్షాత్తు ఆంజనేయస్వామి అని అందరిపై ఆ భగవంతుడి కృప ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంగా శ్యామ్ కుమార్, రావుల శ్రీనివాస్ గౌడ్, శివశంకర్ కన్నయాదవ్, రాముగౌడ్, అరవింద్ పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా అహ్మద్

**హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్కు చెందిన మాజీ వార్డు సభ్యుడు నియామకం అయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి జారీ చేసిన నియామకం పత్రాన్ని శనివారం అహ్మద్ కు అందజేశారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ ప్రజా పథకాలను అర్హులైన ప్రజలకు అందే విధంగా ప్రచారం చేస్తామన్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఘన విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.